యవిభక్తమై సూక్ష్మావస్థనున్న ప్రకృతినుండి సర్వేశ్వరుడీ జగత్తునంతను సృష్టించుచున్నాడు. ప్రకృతి (అవిద్య) యనెడి భగవన్మాయచే ఆ ప్రకృతియందే పురుషుడు (జీవాత్మ) బాధింపబడుచున్నాడు. ఇట్టి సర్వేశ్వరుడు ప్రకృతి కీశ్వరుడగుటచే 'మాయీ' యని శ్రుతియందు వ్యవహరింపబడినది. కాని ఈశ్వరుడు మాయాబద్ధుడను నర్థములో వ్యవహరింపబడలేదు. 'అన్యః' అని ఈశ్వరవ్యతిరిక్తుడగు జీవుడు మాత్రమే మాయకులోనైయున్నాడు. అట్లే 'భోక్తాభోగ్యం ప్రేరితారంచ మత్వా' (శ్వేతా) జీవుడు భోక్త (కర్మఫలముల ననుభవించువాడు) యనియు ప్రకృతి భోగ్యయనియు ఈశ్వరుడు ప్రేరకుడనియు తెలిసికొనువాడు ముక్తుడగు నని చెప్పుటచే జీవప్రకృతి పరమాత్మలకు క్రమముగ భోక్తృత్వభోగ్యత్వనియంతృత్వములచే పరస్పరభేదము స్పష్టముగా చెప్పబడుచున్నది.

(17) ప్రకృతి గుణములు

'వికారాంశ్చ గుణాంశ్చైవ విద్ధి ప్రకృతిసంభవాన్' (గీత 13 20) రూపముయొక్క మార్పులును గుణములును ప్రకృతిపరిణామవస్తువులందుండును. జీవునితో సంబంధపడిన ఈ ప్రకృతియే ఇచ్ఛాద్వేషాదులగు తన వికారములచేత జీవునకు బంధహేతువగును. ఆప్రకృతియే అమానిత్వాదులగు తనవికారములచే నాతనికి మోక్షహేతువుగూడ కాగలదు. 'పురుషః సుఖదుఃఖానాం భోక్తృత్వే హేతురుచ్యతే' (గీ 13-20) 'కర్తా శాస్త్రార్థవత్త్వాత్' (బ్రహ్మసూత్రం) అను ప్రమాణములచే శరీరమునధిష్ఠించు క్రియాయత్నమునకు హేతువగుటయే పురుషున

కర్తృత్వమనియు ప్రకృతిసంసర్గమునొందిన పురుషుడే సుఖదుఃఖానుభవాశ్రయుఁడనియు సుఖదుఃఖభోక్తయనియు తెలియుచున్నది 'పురుషః ప్రకృతిస్థోహిభుఙ్క్తే ప్రకృతిజాన్ గుణాన్ , కారణం గుణసంగోఽస్య సదసద్యోని జన్మసు' (గీ13-22) జలమునకగ్నిసంబంధముచే నష్ణముకలిగినట్లు బద్ధాత్మకచిత్సంబంధముచే యవిద్యాకర్మవాసనలు కల్గును వివిధవిషయోపభోగములు అచిత్సంబంధమాత్రజన్యములు గుణత్రయస్వభావము గలది యచిత్తమాత్రమే 'ఇతస్త్వన్యాం ప్రకృతిం విద్ధిమేపరామ్' (గీత 7-5) అనునట్లు అచిన్మిశ్రితముగాని శుద్ధాత్మపరమపురుషునికి శరీరమగుచున్నది అట్టియాత్మకే ఈశ్వరారాధనప్రవృత్తియు తద్గుణానుభవమును తజ్జన్యపరమానందానుభవమను స్వభావము ప్రకృతిచేతనే బద్ధాత్మ శుభాశుభయోనులందు జనించుటకు హేతువగుచున్నది ప్రకృతిగుణములయందలి సుఖాసక్తియే జన్మమునకు కారణమగును

(18) ఈశ్వరుడే జగత్తుకు కారణము.

ఈశ్వరుడు సర్వాన్తర్యామియై భూతరూపములతో జగత్తుకుపాదాన కారణమగును అనగా నామరూపవిభాగానర్హమగునట్లు లీనయైయుండి సూక్ష్మచిదచిత్తులచేకూడియున్న బ్రహ్మమే స్థూలమగు ప్రపంచమునకుపాదానకారణమగుచున్నదనియర్థము. ఈయంశము 'భూమిరాపోఽనలో వాయుః ఖం మనో బుద్ధిరేవచ, అహంకార ఇతీయం మే భిన్నా ప్రకృతిరష్టధా, అపరేయమితస్త్వన్యాం ప్రకృతిం విద్ధిమేపరామ్, జీవభూతాం మహాబాహో యయేదం ధార్యతే జగత్' (గీత 7 4,5) అను

ప్రమాణములచే తెలియుచున్నది 'యః పృథివ్యాంతిష్ఠన్' 'అన్తః ప్రవిష్టశ్శాస్తా జనానాగ్ం సర్వాత్మా' (తైత్తి) యను నట్లు సమస్త ప్రపంచము ఈశ్వరునకు శరీరము అట్లే సమస్త ప్రపంచమున కీశ్వరుడంతర్యామియై యుపాదాన కారణమగు చున్నాడు 'బహుస్యాం ప్రజాయేయేతి' (ఛాందో 6-2) 'తదాత్మానగ్ం స్వయమకురుత' (తై) అనునట్లు ఆ ఈశ్వరుడే స్వస్వరూపముతో సర్వప్రపంచమునకు సర్వథా ప్రేరకుడై నిమి త్తకారణమగుచున్నాడు 'పరాస్యశక్తిర్వివిధైవ శ్రూయతే' (శ్వేతా 6 8) ఇత్యాది ప్రమాణములచే యీతడు జ్ఞానశక్త్యాది విశిష్టుడై సహకారికారణ మునగుచు నిట్లు త్రివిధకారణమగు చున్నాడు ఈశ్వరుడు జగదాకారమున బరిణమించునప్పుడు వికారమునొందుటచే వికారదోషము కలుగదు సూక్ష్మావస్థ స్థూలముగనగుటయే వికారముగ దోచినదిగాని స్వభావమున నెట్టివికారము గలుగుటలేనందున నిది దోషముకాదు

(19) ఈశ్వరలక్షణము హేయప్రత్యనీక కల్యాణగుణనిధి —

నిఖిలానంత విభవైకలిలుడును, సకలనిష్కళల స్వభావైక దేవుడును, నిత్యలీలావిభూతి నాయకుడును సత్యజ్ఞానానంద దివ్య మంగల స్వరూపుడును అప్రాకృత దివ్యతేజో విలసితుడును స్వాభావికానవధికాతిశయజ్ఞాన బలైశ్వర్యవీర్య తేజశ్శక్త్యాద్య నంత కల్యాణగుణనిధియు అచింత్య దివ్యాద్భుత సౌందర్య సౌగంధ్య సౌకుమార్య లావణ్య యౌవనాది విలసితుడును శ్రీభూనీలానాయకుడును వాత్సల్యైక జలధియు దివ్యాభరణ దివ్యవస్త్ర దివ్యాయుధాదిసమంచితుడును నిర్హేతుకోపాదాన

నిమిత్త సహకారికారణమును పరవ్యూహవిభవాన్తర్యామ్యర్చా స్వరూపియును అఖిలజగదాధారుడును పరాత్పరుడునగు సర్వేశ్వరుడు శ్రియఃపతియని ప్రమాణములు చెప్పుచున్నవి.

ఇందుకు 'పరాత్పరంపురుషం' (ముండకం) 'వేదాహమేతం పురుషం మహాన్తం, ఆదిత్యవర్ణం తమసః పరస్తాత్' 'సబ్రహ్మసశివస్సేన్ద్రః సోక్షరః పరమః స్వరాట్' (తైత్తి) 'వేదైశ్చసర్వైరహమేవవేద్యః' (గీతా 15 15) 'అహంసర్వస్య ప్రభవోమత్తః సర్వం ప్రవర్తతే' (10-8) 'మయిసర్వమిదం ప్రోతం' (7-7) 'భోక్తారం యజ్ఞతపసాంసర్వలోకమహేశ్వరం, సుహృదం సర్వభూతానాం జ్ఞాత్వా మాం శాన్తిమృచ్ఛతి' (5-29) 'మత్తః పరతరం నాన్యత్కించిదస్తి ధనంజయ (7 7) 'స్వకర్మణాతమభ్యర్చ్య సిద్ధిం విందతిమానవః'(18 46)'అహంకృత్స్నస్యజగతః ప్రభవః ప్రలయస్తథా' (7-6) 'మయాతతమిదం సర్వం జగదవ్యక్త మూర్తినా' (9 4) 'మయాధ్యక్షేణ ప్రకృతిః సూయతే సచరాచరమ్' (9 10) 'సర్వస్యచాహం హృదిసన్నివిష్టోమత్తః స్మృతిర్జ్ఞానమపోహనం చ' (15 15) 'దివిసూర్యసహస్రస్యభవేద్యుగపదుత్థితా '(11-12) 'సృష్టిస్థిత్యంతకరణీం బ్రహ్మ బ్రహ్మవిష్ణుశివాత్మికామ్, స సంజ్ఞాం యాతి భగవానేక ఏవ జనార్దనః' (శ్రీవిష్ణుపురాణం) ఇత్యాది పరశ్శతప్రమాణములు చూడదగినవి

(20) లక్ష్మీవిశిష్టుడగు నారాయణునకే రక్షణాధికారము కలదు — 'హ్రీశ్చతేలక్ష్మీశ్చపత్న్యౌ' (పురుషసూ) అని పరబ్రహ్మమగు విష్ణునకు శ్రీదేవియు భూమిదేవియునను నిరువురు భార్యలుకలరు 'అస్యేశానా జగతో విష్ణుపత్నీ' 'నీలతోయద

మధ్యస్థా విద్యుల్లేఖేవ భాస్వరా' 'ఈశ్వరీం సర్వభూతానాం' అను శ్రుతులు లక్ష్మీస్వరూపమును ప్రశంసించుచున్నవి మరియు నాయకి జగన్మాతయనియు 'మాతరం పద్మమాలినిమ్' 'నిచ దేవీంమాతరం' 'త్వంమాతా సర్వలోకానాం దేవదేవోహరిఃపితా, త్వయైతద్విష్ణునాచాంబ జగద్వ్యాప్తం చరాచర' (శ్రీవిష్ణు పురాణం) ఈ మొదలగు ప్రమాణములు చెప్పుచున్నవి మరియు విష్ణునివలె ఈమెయు సర్వశేషియై విష్ణున కనపాయినియైయున్న దని 'విష్ణోర్దేహానురూపాంవై కరోత్యేషాత్మనస్తనుమ్' 'అస్యా దేవ్యాయథారూపమంగప్రత్యంగసౌష్ఠవమ్, రామస్యచయథా రూపంతస్యేయమసితేక్షణా' 'నిత్యైవైషా జగన్మాతావిష్ణోః శ్రీరనపాయినీ, యథాసర్వగతో విష్ణుస్తథైవాయం ద్విజోత్తమ' 'సర్వేషామేవ లోకానామీశ్వరీ మమవల్లభా, అస్యామమచ శేషంహివిభూతిరుభయాత్మికా' యను మొదలగు ప్రమాణములు చెప్పుచున్నవి లక్ష్మీస్వరూపము భగవానుడగు విష్ణుని స్వరూపమువలె నిత్యమై సమస్తకల్యాణగుణైకతానమైయుండు టచే తదనురూపమై దివ్యమై విగ్రహసౌందర్యము కప్పుచును కారవడకి యుండును ఇట్టి దివ్యసంపతులసేవయే చేతనులకు పరమప్రాప్యము భూమిదేవియు శ్రీ మహాలక్ష్మియొక్క యంశమేనను విషయమును ప్రమాణములు చెప్పుచున్నవి

(21) సకల నిష్కలభేదముచే బ్రహ్మము ద్వివిధమై యుండును

'సకలే నిష్కలే భావే సర్వత్రాత్మావ్యవస్థితః' (జ్ఞాన బిందూపనిషత్) 'ద్వేవా బ్రహ్మణోరూపే మూర్తం చామూర్తంచ' అను శ్రుతులు బ్రహ్మస్వరూపము సకలనిష్కలరూపముచే

ద్వివిధమగుచున్నట్లు చెప్పుచున్నవి మరియు 'తస్మాత్పరబ్రహ్మణి సాకారనిరాకారౌ ద్వివిధంరూపం స్వభావసిద్ధమ్ విరుద్ధమితి నాస్త్యేవ, యథా అపరిమితావిచ్ఛిన్నాద్వైతాఖండమహాతేజ స్సత్తా ఇతి నిరాకారః, అపరిమిత తేజోరాశ్యన్తర్గత సూర్య నారాయణమూర్తిరివ సాకారమితి సత్యమ్, విరుద్ధమితినాస్త్యేవ' అని సాకార నిరాకారములకు భేదము అనగా విరోధము లేదని మహానారాయణోపనిషత్తునందు చెప్పబడినది

(22) పరవ్యూహాదిభేదము — బ్రహ్మము పంచప్రకారమైనది 'వైకుంఠేతుపరః ప్రోక్తః వ్యూహావిష్ణ్వాదిపంచకమ్, విభవో రామకృష్ణాదిరంతర్యామీ శరీరగః, విగ్రహాఃప్రతిమార్చా స్యా దాచార్యస్తూపదేశకృత్' 'పరత్వం వ్యూహవిభవావంతర్యా మిత్వమేవచ, అర్చాచార్యావతారాద పాంచవిధ్యం పరికీర్తితమ్, పూర్వస్మాదపి పూర్వస్మాదుత్తరః సులభః స్మృతః' — 'నిత్య ముక్తైకభోగ్యత్వాత్పరవ్యూహాత్మనో హరేః, తత్కాలసన్ని కృష్టైకలభ్యత్వాద్విభవాత్మనః విశిష్టైర్యోగసంసిద్ధైశ్చైన్తర్య త్వాదన్తరాత్మనః, అర్చాత్మనైవ సర్వేషామధికారో నిరంకుశః' అను మొదలగు ప్రమాణములచే సర్వేశ్వరుడు పరవ్యూహ విభవాన్తర్యామ్యర్చాస్వరూపములను నైదుప్రకారములుగను ఆరవదగు నాచార్యస్వరూపముగను లోకానుగ్రహార్థమై వెలసి యుండుననియు నందుక్రమముగ మొదటి మొదటి రూపముకంటె తరువాతి తరువాతిది యెక్కువ సులభమైనదనియు తెలియ దగినది

పరస్వ[illegible]పము — 'దివ్యేపురే హ్యేష వ్యోమ్న్యాత్మా
ప్ర[illegible] [illegible] 'అక్షరే [illegible] పరమే [illegible] 'దివ్యస్థాన
సహస్ర[illegible] [illegible] [illegible] [illegible] [illegible] సూక్ష
హ్మా[illegible] [illegible]తిమ[illegible] [illegible] [illegible]శబ్దాభిధే
యమై యుండు దివ్యనామముల [illegible] చేతను[illegible]మాత్ర
మను[illegible]మై [illegible] [illegible] తేజ రాశియై ప్రకా
శించెడి [illegible] [illegible] ఈ [illegible] నారాయణు
డని వ్యవహరింపబడును ఇట్టి పరస్వరూపియగు సర్వేశ్వరుడు
'సవాసుదేవ పురుషః పంచధాను చాత్మా' యనుచు వ్యూహాభి
వా[illegible] [illegible] [illegible] నైను ప్రకారములుగ
నగుచు సమాశ్రయణసౌలభ్యార్థమై తజ్ఞానాదిషడ్గుణములను
విభజించి తత్తదర్థకారాదులగు[illegible]ముగ రక్షణముతగినట్లు లోకా
లోకములందు సన్నిహితుడగుచుండును

వ్యూహస్వరూపము —'సోవ్యూహమానః పంచభిస్స్వ
గుణైః ప్రపన్నైః సర్వానిమాన్ ధారయిష్యసే' (పారమాత్మిక
శ్రుతి) 'విష్ణుంచ పురుషం సత్యమచ్యుతంచ యుధిష్ఠిర, అని
రుద్ధంచమాం ప్రాహుర్వైఖానస విదోజనాః' మహాభారతము'
అనునట్లు విష్ణుపురుషసత్యాచ్యుతానిరుద్ధులను పంచవ్యూహ
ములనుధరించి జగద్రక్షణము సేయుచుండును ఈవ్యూహస్వ
రూపము గూడ సనకనందనాదులకనుభావ్యమగును

విభవస్వరూపము —'అజాయమానో బహుధా విజా
యతే' (తై శ్రు) 'పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ
దుష్కృతాం, ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే'

(గీతా 4 8) అను శ్లో సారమున [illegible] పాపులను [illegible] ప్రతియుగమునం [illegible] ఈశ్వరు [illegible] చేదే విధమున [illegible] కాలదోషము చే ప్రజలలో [illegible] దుష్టులు బల వంతులై సాధువు [illegible] పాపములు చేయునది లేక భగవానుని శరణాగతులగుటయు వారి [illegible] వ్యాజమున సర్వస్వతంత్రుడని [illegible] సృష్టికారణుడగు విశ్వే రుడు కారణము గమాత్రమే యుండి కార్యరూపియై మత్స్య ద్యావిర్భావ రూపములగను రామకృష్ణాద్యావిర్భావ రూపములగను అవసరము జనించినప్పుడెల్ల యవతరించి లోకోద్ధరణము సేయు చుండునని యర్థము ఆయవతారము లుద్దిష్టకార్యార్థమేర్పడిన వగుటచే తత్కార్యావసానమందు పరమపదమునకు చేరుటచేనయ్యవి తరువాతి కాలములందు లోకులదృష్టికి గానరాజాలవు ఇప్పటి కాలమందలి మనకాయవతారములు మేఘగతజలంబులంబోలె సంశయాస్పదములై యుండుటచే దస్సాధ్యములై యున్నవి అనగా విభవావతారము లతత్కాలస్థితభాగవతజనమాత్ర భోగ్యములే యగును

అంతర్యామిస్వరూపము — ఇది 'ఇందుగలడందు లేడని సందేహమువలదు చక్రి' యని ప్రహ్లాదుడు నిరూపించినట్లు నీరక్షీరసంఘాతమున నీరము ను వేరుపరచి క్షీరము నే గ్రహింప గల రాజహంసలవలె చిదచిత్సంఘాతమగు పరమాత్మస్వరూప ము నుండి పరమాత్మను విభజించి యనుభవించు శక్తియుతులై యష్టాంగ యోగనిష్ఠులగు పరమయోగులకు మాత్రమే శక్య మగుచున్నది ఇట్టి యోగు లనుభవించునదే 'ఈశ్వరః సర్వ

భూతానాం హృద్దేశేஉర్జున తిష్ఠతి' (గీత 18 61) య ఆత్మని తిష్ఠన్' ఇత్యాది ప్రమాణముల చేతను శ్రుతిచేతను హృదయగుహావాసియగు జీవాత్మ యంతర్యామి స్వరూపము ఆ స్వరూపమును సాక్షాత్కరించుకొనుట భూగతజలంబులవలె ఖననాదిసాధ్యము

అర్చాస్వరూపము — ముముక్షుః బ్రహ్మోపాసీత' 'విష్ణుమేవార్చయేత్' 'యో యో యాం శ్రద్ధయార్చితుమిచ్ఛతి' (గీతా 7 21) 'అనన్యస్య పాదభజనస్య తదేవ కాన్యస్య ప్రత్యక్షే భువి వేంకటాద్రౌ' (వరాహపురాణము) ఇత్యాది ప్రమాణములచే శ్రీ వేంకటాద్రి మొదలగు దివ్యక్షేత్రములందు స్వయంవ్యక్తాదిరూపముగ దివ్య మంగళవిగ్రహయుక్తుడైన వేంచేసియుండు భగవద్దివ్యబింబముల నిరంతర ధ్యానదర్శనార్చనాదులచే చేతనులకు మోక్షము పరమసులభమైయుండును. ఈయవతారము మహోదకముచే నిండి నిబిడమైన తటాకజలములవలె అత్యల్పప్రయత్నముగూడ లేక ననుభవింప సాధ్యమైయున్నది ఇట్లు యధికారితారతమ్యవివక్షితిలేక సర్వచేతనభోగ్యము సులభసాధ్యము నగుట యుక్తమైనది

ఆచార్యస్వరూపము —'ఆచార్యదేవో భవ' (తై శిక్షావల్లి) ఆచార్యులు తమంతట తాము నిర్హేతుకకృపావిశేషముచే చెల్లాచెదరై సంసారఖేదముచే ప్రమత్తులై దరిగానక భగవదాభిముఖ్యమును పొంద నశక్తులైయుండు శిష్యులను వెదకికొనుచు వచ్చి వారికనాదివాసనానువర్తమానమగు దేహాత్మభ్రమాద్యజ్ఞానమును పోగొట్టి జ్ఞానజ్యోతిని జూపి

శిష్యుల హృదయములను ఆక్రమించునట్లు తీర్చి దిద్ది వారిని భగవదనుగ్రహపాత్రుల జేయుదురు. పైన ముందు చెప్పిన పంచప్రకారమగు నీశ్వరావతారములలో నత్యంతసులభులు వీరి యనుగ్రహము చేతనే భగవత్స్వరూపరూపవిభవైశ్వర్యములన్నియు మనకు తెలియవచ్చుటచే వీరియుపకారము వర్ణింపనశక్యము. అర్చావతారమును సాక్షాత్తుగ నారాధించెడి యర్హతగల కులమునందు జన్మించిన యాచార్యుని యొదలి ప్రవృత్తిచే విజ్ఞానవికాసము అధికముగ కలుగగలదు. దానిచే మోక్షసిద్ధి కరతలామలకమగును.

(23) సగుణనిర్గుణోపాసనములు, అందలి సుకరదుష్కరత్వములు - 'క్లేశోఽధికతరస్తేషా మవ్యక్తాసక్తచేతసామ్, అవ్యక్తా హి గతిర్దుఃఖం దేహవద్భిరవాప్యతే' (గీ 12-5) ఇంద్రియగోచరముగాక యవ్యక్తరూపియగు పరమాత్మనుపాసించుట మిక్కిలి కష్టసాధ్యమని గీతయందు శ్రీకృష్ణపరమాత్మ యుపదేశము. ఐనను ప్రాకృతములగు నింద్రియములచే నప్రాకృతుడగు పరబ్రహ్మమును గ్రహించుటెట్లని సందేహము సహజముగ కలుగవచ్చును. అందుకు 'యే తు సర్వాణి కర్మాణి మయి సన్న్యస్య మత్పరాః, అనన్యేనైవ యోగేన మాం ధ్యాయన్త ఉపాసతే, తేషామహం సముద్ధర్తా మృత్యుసంసారసాగరాత్, భవామి న చిరాత్పార్థ మయ్యావేశితచేతసామ్' (గీ 12-6,7) ఎవ్వరు నాయందు లగ్నమైన మనసు కలవారలై సర్వకర్మలఫలమును నాకే యర్పించి తదేకనిష్ఠతో నన్ను ధ్యానించుచు ఆరాధింతురో వారలను మృత్యురూపమగు సంసారమనెడి సముద్రమునుండి

దాటంబు నెవి [illegible]
యుండు లేదు [illegible]
పానసము ను తితె [illegible]
సా రోపాసగల [illegible]
ప్రత్యుపకారము [illegible]
పరమాత్మ [illegible]
సమ్మ [illegible]
నుదరించు [illegible]
నాతలు వేగము [illegible]
పాండిత్యబలము [illegible]
వ ర్తించుటచే [illegible]
చేరగలరో అనటికే [illegible]
చూచుచుండు [illegible]
ప్రవ ర్తించుదురు [illegible]
మును [illegible] పదు తె [illegible]
చం నెల్తొ [illegible] చెద
నన్న [illegible] పోవుట యు
లోకానుభవముచే [illegible] దీని నే
అవ్యా [illegible] సకల [illegible] సా రోపా [illegible] సుఖముగ భగవ
దాభిముఖ్యవ ర్తు ల [illegible] తెలియు [illegible]

(24) మో క్షసాధ [illegible]
ములు — మోక్షప్రా ప్తి [illegible] నే మార్గము
కలవు మొటమొదట వేద [illegible] నిర్వి [illegible]

బుద్ధితో స్వధర్మమును విడనాడి నిష్కామముగ చేయబడు పుణ్యకర్మ కారణమగుటం చేతను గీతయందు 'నహి దేహభృతా శక్యం త్యక్తుం కర్మాణ్యశేషతః, యస్తు కర్మఫలత్యాగీస త్యాగీత్యభిధీయతే (18-11) యనుట్లు దేహధారియగువాడు కర్మాచరణమును విడజాలడు కావున కర్మఫలత్యాగమెవ్వడు వదలివేయునో వాడె త్యాగియని చెప్పబడుచున్నది మరియు 'మోహాత్తస్య పరిత్యాగస్తామసః పరికీర్తితః' (గీత 18-7) యని కర్మస్వరూపత్యాగము నిషిద్ధమనియు గర్హింపబడినది మరియు 'స్వే స్వే కర్మణ్యభిరతః సంసిద్ధిం లభతే నరః' (గీత 18-45) యని వేదములు తెలుపు స్వవర్ణాశ్రమోచిత కర్మములను శ్రద్ధాభక్తులతో నాచరించువాడు చిత్తశుద్ధిరూపమగు ఫలము బొందును ఇట్లు చిత్తశుద్ధి కలిగినను శాస్త్రోక్తమగు నితరశుద్ధులను పొందినను స్వభావానువృత్తమై అనాదివాసనాసంక్రాంతమైన దోషశేషము పోయి సహజమగు చిత్తచాంచల్యము నశించి స్థైర్యము కలుగవలెనని యోగాభ్యాస మావశ్యకము మనసునకు చాంచల్యమనునది ఇంగువకట్టిన గుడ్డలోని ఇంగువను తీసివైచినను గుడ్డయందలి ఇంగువవాసన చిరానువృత్తమై పోక యుండునట్లును పాదరసమునకు శుద్ధులొనర్చినను దానిని బద్ధముచేయుటకై సంస్కారాంతరమావశ్యకమైనట్లును చిత్తమున కెన్ని శుద్ధులు జేసినను యోగాభ్యాస మట్లావశ్యకమైయుండును దీననే 'యోగశ్చిత్తవృత్తి నిరోధః' యని పతంజలి మహర్షి శాసించియున్నారు గీతయందును 'కర్మిభ్యశ్చాధికో యోగీ తస్మాద్యోగీ భవార్జున'

(శ్లో 46) యని సకల శ్రౌతస్మార్త కర్మములచేయు [illegible]
యోగాభ్యాసపరుడగు [illegible]
యోగివి కమ్మని (శ్రీ) కృష్ణపరమాత్మ [illegible]
శత చెప్పుచున్నది ఇట్టి [illegible]
యోగము [illegible]
దనియు అచిత్సంసర్గమును విడిచి [illegible]
త[illegible]యమున పొందుట [illegible]
హారి యోగము [illegible] చవలయును [illegible]
స్వస్వరూపజ్ఞానమేర్పడు [illegible] చే యోగమునే [illegible]
సిద్ధించునని సాధు[illegible] యోగజ [illegible] దేహ
త్రయాభిమానము [illegible] దేహా [illegible]
శుద్ధాత్మయొక్క నిజస్వరూపము [illegible]
స్థితియే చిదచి ద్వివేక [illegible] జ్ఞానచే హృద
యమున నిర్మలమై [illegible]
[illegible] నిర్మలమై [illegible] సూర్యబింబము [illegible]
వచ్చునట్లు చిదాకాశము శుద్ధమై దేహాంతర్యామి
ప్రకాశించుచుండును [illegible] పరిశుద్ధాత్మస్వరూపము [illegible]
మగును దీనినే దేహవిముక్త శుద్ధాత్మయని వేదాంతులందురు
దీనినే కైవల్యార్థులు మోక్షమందురు ఇట్టి ఆత్మను పీడిన
కేవలాత్మ 'యస్యాత్మాశరీరం' (బృహ -7-23) అనునట్లు
లనము కేవలమైన దానినిగి [illegible] తన్ను యుపాసించు బ్రహ్మ
త్మకుని తెలుసుకొని ఆత్మలేని [illegible] శరీరము [illegible]
తానంతర్యామియు శరీరియునగు పరమాత్మను ద్వ్యాపకొని
అనన్యచిత్తముతో నాతని చింతించుటయే ఈశ్వరధ్యానము

[illegible] స్వస్వరూప

[illegible]

[illegible] దక్షిణాగ్ర [illegible]

[illegible] దిర్ఘ ముఖ [illegible]

[illegible] భక్తి [illegible] రమ్య

[illegible] జ్ఞానంతో

[illegible] స్వతే [illegible] న మనిన

[illegible] దశయు

[illegible] అనిర్వచనమైన

[illegible] అనుభవింపుటకు

[illegible]

[illegible] భక్తి [illegible]

[illegible] పద్మయు [illegible] నీ భక్తి

[illegible] (త 8-22)

[illegible] ముగ [illegible] టకు చూచు

టకు నా [illegible] సాధ్యము [illegible] నీ [illegible]

[illegible] సవ [illegible] ప్రసన్నుడనై నా రూపమును

[illegible] కుడై [illegible] ణము

[illegible] యు [illegible] విధి

[illegible] కే [illegible]

[illegible] గ్రాహకమై

[illegible] గ్రహించు [illegible]

[illegible] తుడై ఆ [illegible] నిలువజాలనంతటి

నిర్వేదముతో ననన్యభక్తిగలిగి తన్నుతానే భగవంతునకర్పించి యాత్మరక్షాభరము భగవానునియందు వైచి భయరహితుడై యుండుటను భరసమర్పణమనియు భరన్యాసమనియు శరణాగతి యనియు ప్రపన్నులనుచున్నారు ఈచేతనుని సౌఖ్యము సంసారభారము తలిదండ్రులయందు విడచి నిర్భరుడై తిరుగు బాలునిసౌఖ్యమును పోలియుండును ఇట్టి యాత్మార్పణముచే ప్రాపంచికవ్యామోహావిరక్తియు పరమాత్మ యందు అనురాగమును వృద్ధియగును ఈవిషయమే 'పరమాత్మని యోరక్తో విరక్తోపరమాత్మని' యని ప్రాపంచిక వ్యాపారములందు విరక్తియు పరమపురుషుని భజనమునందు అనురాగమును గల్గియుండుట భక్తుని ధర్మమనియు అట్టి యవస్థయే ఉద్దిష్టమనియు చెప్పబడినది అట్లే 'యోమామే వమసంమూఢో జానాతి పురుషోత్తమమ్, స సర్వవిద్భజతిమాం సర్వభావేన భారత' (గీత15-19) ఎవ్వడు ఏమరుపాటులేని నిశ్చలచిత్తవృత్తితో నన్నిజీవాత్మలకంటె వేరైన పురుషోత్తమునిగ దెలసికొనుచున్నాడో అట్టిభక్తుడే నన్ను సర్వవిధబంధువుగ ననవరతమారాధించుచున్నాడనియు వాడు సర్వజ్ఞుడనియు తెలియుమని భగవానుడుచెప్పెను ఈయర్థమే 'స్వకర్మనిరతిర్యోగోజ్ఞానంధ్యానం భజిస్తథా, ప్రపత్తిశ్చ విరాగిత్వమర్చాంగాని యథాక్రమమ్' అని కర్మాదులగు నేడంగములతో జేరిన యర్చనమే ముక్తిసాధనమను పూర్వాచార్య నిబంధనమందు చెప్పబడుచున్నది పైగీతాశ్లోకమందలి 'సర్వవిత్, సర్వభావేన' యను పదముల రెండిటి ప్రయోజనమును ఇప్పుడే సంగతము కాగలదు ఇట్లే 'కోధర్మస్సర్వధర్మాణాం భవతః

పరమోపాయః అను యర్జునుని ప్రశ్నకు సమాధానముగ 'ఏష మే సర్వధర్మాణాం ధర్మోఽధికతమో మతః, యద్భక్త్యా పుండరీకాక్షం స్తవైరర్చేన్నరస్సదా' అని భగవదర్చనము నుత్తమధర్మముగ భీష్ముండు చెప్పెను మానసికమాత్రమగు కైంకర్యము కంటె కరణత్రయసాధ్యమగు నర్చనముత్తమమను టయే వారిమతము అట్టి కైంకర్యనిరతులే బ్రహ్మవిద్యానిష్ఠు లను ఆకైంకర్యమే యుత్తమ బ్రహ్మవిద్యయను ప్రమాణ ములు చెప్పుచున్నవి 'తస్మాన్మామేకం శరణం వ్రజ, మద్భక్తి నిష్ఠో భవ, మదీయోపాసకో భూత్వా మామేవ ప్రాప్స్యసి (మహా నారాయణశ్రుతి) ఇదం జ్ఞానముపాశ్రిత్య మమ సాధర్మ్య మాగతాః, సర్గేపి నోపజాయన్తే ప్రలయే న వ్యథన్తి చ (గీ 14-౨) అను మొదలగు రీతిని అర్చనము చేయు సాధకునకు భగవ దనుగ్రహము చే జ్ఞానాకారమగు ప్రకృతిబంధము తెగి భగవ త్కైంకర్యలాభజనితమగు నానందానుభవము కలిగి 'పరమం సామ్యముపైతి (శ్రుతి) యనునటు భగవత్సాయుజ్యము ప్రాప్తించును ఇయ్యది పునరావృత్తిరహితమగు నత్యానంద మగును

(2౦) పరిపూర్ణ బ్రహ్మానందానుభవమే మోక్షము — పరి పూర్ణబ్రహ్మానందానుభవమే మోక్షము ఇట్టి యనుభవము కలవాడే ముక్తుడు అట్లగుటచే అనుభవరూపమగు నానందము అనుభోక్తయగు జీవుడు అనుభావ్యుడగు నీశ్వరుడను సిద్ధించు చున్నారు 'అమితతేజః ప్రవాహో పారరక్షా నిత్యవైకుంఠం విభాతి తచ్చ నిరతిశయానందాఖండ బ్రహ్మానందనిజమూర్త్యా

కారేణ జ్వలతి' (మహానారాయణం) అనియు, 'నతత్ర సూర్యోభాతి నచంద్రతారకం నేమా విద్యుతో భాన్తి కుతో యమగ్నిః, తమేవభాన్తమనుభాతి సర్వం తస్య భాసా సర్వమిదం విభాతి (శ్రుతి) అనియు శ్రీవైకుంఠ స్వరూపము వర్ణింపబడినది ఈవైకుంఠలోకమును పొందుటకు వలయు సాధనసంపత్తిని అందు ప్రవేశించెడి ప్రకారమును కాశ్యప మహర్షి యీక్రిందిరీతిని చెప్పుచున్నారు 'ఏవంయఃకురుతే భక్త్యా స సర్వాన్ కామానిహలోకే చిరమనుభూయ దేహావసానే సద్యః శంఖచక్రధరః శ్యామలాంగశ్చతుర్భుజో భూత్వాగగనే గరుడారూఢః సర్వదేవసమస్తాత్రెర్యో రవిమండలంభిత్వా తస్యోపరి చంద్రమండలగతానమార్గేణ సర్వాన్ లోకానతీత్య సత్యస్థం సత్యలోకే ప్రతిష్ఠితమనాది జగద్బీజమ శేషవిశేషం నిత్యానంద మమృతరసపాననత్సర్వదా తృప్తికరం పరమాత్మనో నిత్యనిషేవణం శాశ్వతపరంజ్యోతిః ప్రపశ్యతీతి విజ్ఞాయతే' ఈయర్థమే 'ఏషసంప్రసాదోఽస్మాచ్ఛరీరాత్సముత్థాయ పరంజ్యోతిరుపసంపద్య స్వేన రూపేణాభినిష్పద్యతే' అనుఛాందోగ్యశ్రుతిచేతను 'అగ్నిర్జ్యోతిరహః శుక్లః' (8 24) ఇత్యాది గీతావచనముచేతను ధ్రువపరుపబడుచున్నది ఇట్లే 'వేదాహమేతం పురుషం మహాన్తమ్, ఆదిత్యవర్ణంతమసః పరస్తాత్, తమేవం విద్వానమృత ఇహాభవతి, నాన్యః పంథా విద్యతేఽయనాయ' సర్వవ్యాపియగుటచే ప్రకృతిమండలమున కావలగూడ వ్యాపించి యాదిత్యునివలె ప్రకాశించు పరమ పురుషు నారాధించుటకంటె తారణోపాయము వేరు కానరాదు అని శ్రుత్యంతరములు చెప్పుచున్నవి

(26) ముక్తినీయగలవాడు శ్రీమన్నారాయణుడే 'ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేచ్ఛ్రియమిచ్ఛేద్ధుతాశనాత్, ఈశ్వరాత్ జ్ఞానమన్విచ్ఛేన్మోక్షమిచ్ఛేజ్జనార్దనాత్' అను శంభురహస్య ప్రమాణమువలన నారోగ్యము నిచ్చుటకు భాస్కరుడును ధనము నిచ్చుటకగ్ని జ్ఞానము నిచ్చుటకీశ్వరుడును మోక్షమిచ్చుటకు శ్రీమన్నారాయణుడును ఉపాసించదగిన వారని తెలియుచున్నది మరియు 'యోయోయాంయాంతనుః భక్తః శ్రద్ధయార్చితుమిచ్ఛతి, తస్య తస్యాచలాం శ్రద్ధాం తామేవ విదధామ్యహమ్' (గీ 7 21) అనునట్లు ఎవ్వరెవ్వరేయేదేవతను స్వతంత్రముగ నుపాసించినను ఆయాదేవత కంతర్యామిగ నుండి తానే ఆయాయాదేవతలద్వారముగ భక్తుల వాంఛితముల నొసంగెదననియు శ్రీకృష్ణపరమాత్మ చెప్పుచున్నాడు ఈయర్థమే 'యేప్యన్యదేవతాభక్తాయజన్తే శ్రద్ధయాన్వితాః తేపి మామేవకౌంతేయ యజన్త్యవిధిపూర్వకమ్' (గీత 9 23) యని తననుగాక ఇతరదేవతలను పూజించెడివారలును తదంతర్యామి యగు తననే యబుద్ధిపూర్వకముగ నారాధించినవారై ఫలభాక్కులగుదురనియు చెప్పబడినది లోకములో కూడ నొక్క చక్రవర్తి నుపాసించుటవలన కలిగెడి మహాఫలము తన్నియుక్తాధికారివర్గమువారి నుపాసించుటచే కలుగుట లేక ఆయధికారులు తమతమ శక్త్యనుగుణమగు ఫలమును మాత్రమే ఈయగలరు అట్లే సర్వేశ్వరేశ్వరుడగు మహావిష్ణునే ఆరాధించుటవలన లభ్యముకాగల మోక్షానందమును 'అంగాన్యన్యాదేవతాః' అనునట్లు ఇతరదేవతలవలన పొందుట సంభావితము కాజాలదు ఈరహస్యమే అంతర్యామి

బ్రాహ్మణమందు 'య ఆదిత్యేతిష్ఠన్ యమాదిత్యో న వేద, యస్యాదిత్యశ్శరీరమ్' ఇత్యాదులందు స్పష్టపరుపబడినది అనగా ఆదిత్యాదిదేవతారూపమైన యేనాదేహమును అనగా దేహమైన యేయేదేవతను అది నాదేహమని తెలియకపోయినను యెవ్వరెవ్వరు భక్తియుక్తులై అర్చింపగోరెదరో వారియందుండెడి శ్రద్ధయనునది నాదేహమునుగురించినదే యగుటచే నేను ప్రీతుడనై వారికి ఫలప్రదాత నగుచున్నానని యర్థము

మోక్షప్రదాత యగుటచే పరంబ్రహ్మశబ్దవాచ్యుడు శ్రీమన్నారాయణుడే —'నిత్యోనిత్యానాం' అను శ్వేతాశ్వతరశ్రుతివలన సకల చేతన వర్గమునకు మోక్షదాత యగువాడొక్కడే కలడనియు 'ఏకోహవై నారాయణ ఆసీత్, నబ్రహ్మనేశానో నేమే ద్యావాపృథివీ' యను మహోపనిషచ్ఛ్రుతిచే ఆయొక్కడు బ్రహ్మరుద్రాదులుగాక శ్రీమన్నారాయణుడేననియు, 'న తత్సమశ్చాభ్యధికశ్చ దృశ్యతే' యని ఆతనితో సమానులుగాని ఆతనికంటె గొప్పవారుగాని వేరెవ్వరును లేరనియు స్పష్టము ఆతనినే 'నారాయణ పరం బ్రహ్మ తత్త్వం నారాయణః పరః, నారాయణపరం జ్యోతిరాత్మానారాయణః పరః', 'స బ్రహ్మ సశివస్సేన్ద్రస్సోஉక్షరః పరమః స్వరాట్' అనునట్లు పరంబ్రహ్మము, పరంజ్యోతిః అని ముఖ్యవృత్తిచేతను చతుర్ముఖుడు, శంకరుడు, ఇంద్రుడు, అక్షరము, స్వరాట్ అను వృత్త్యంతరముచేతను శిష్టులు వ్యవహరించుచున్నారు మరియు 'యచ్చ కించిజ్జగత్యస్మిన్ దృశ్యతే శ్రూయతేஉపి వా, అన్తర్బహిశ్చ తత్సర్వం వ్యాప్యనారాయణః

స్థితః' యనినారాయణుని సర్వవ్యాపిత్వము 'ఏష సర్వభూతాన్త రాత్మా అపహతపాప్మా దివ్యో దేవ ఏకో నారాయణః' అని యా తనియంతర్యామిత్వాహేతు ప్రతిభట కల్యాణగుణవత్త్వము 'నారాయణాద్బ్రహ్మా జాయతే,నారాయణాద్రుద్రో జాయతే' ఇత్యాదులచే యాతని జగత్కారణత్వము మొదలగునవి తెలియనగును ఈయర్థమునే యీదిగువ ప్రమాణాంతరము లును చెప్పుచున్నవి 'సృష్టిస్థిత్యంతకరణీం బ్రహ్మవిష్ణుశివాత్మికామ్, స సంజ్ఞాం యాతి భగవా నేక ఏవ జనార్దనః' (శ్రీవిష్ణు పురాణము) అహం కృత్స్నస్య జగతః ప్రభవః ప్రలయ స్తథా,' (గీత7-6) 'ఉత్తమః పురుష స్త్వన్యః పరమాత్మేత్యుదాహృతః' (గీత15 17) 'అహం సర్వస్య ప్రభవో మత్తః సర్వం ప్రవర్తతే' (గీత10-7) 'విష్ణుః సర్వేషామధిపతిః పరమః పురాణః పరో లోకానామజితో జితాత్మనే భవతే భవాయ స్వాహా' (పారమాత్మికోపనిషత్)

ఇట్లు అతీంద్రియార్థనిర్ణాయకప్రమాణములగు శ్రుతిస్మృతులచే తెలుపబడిన విష్ణుపారమ్యమును ప్రశంసించుచు శాస్త్రానుభవ ద్వయజ్ఞానవృద్ధులగు మహర్షులచే సమృద్ధమగు సభయందు 'వ్యాసో నారాయణో హరిః' యని కీర్తింపబడెడి వ్యాసభగవానుడు శపథముచేసి 'ఆలోడ్య సర్వశాస్త్రాణి విచార్య చ పునః పునః, ఇదమేకం సునిష్పన్నం ధ్యేయో నారాయణస్సదా, సత్యం సత్యం పునస్సత్యముద్ధృత్య భుజముచ్యతే, వేదశాస్త్రాత్పరం నాస్తి న దైవం కేశవాత్పరమ్' అని తన నిశ్చయమును ముమ్మారు పలికియున్నారు. అట్లే జాతి

మతకులవర్ణాశ్రమవిచక్షణము లే యాస్తికులగు నెల్లరును తాము తాము యేయే కార్యములను జేసిను తుట్టతుదను 'కాయేన వాచా మనసేంద్రియైర్వా బుద్ధ్యాత్మనా వా ప్రకృతేః స్వభావాత్, కరోమి యద్యత్సకలం పరస్మై నారాయణాయేతి సమర్పయామి' యని నారాయణుని కే ఆయా కర్మ ఫలమునర్పించి కృతార్థులగుచుండుట కలదు

భగవానుని విశ్వరూపము సత్యమైనదే — విశ్వరూపము విద్యాకల్పితమైనది కాదు 'త్వమక్షరం పరమం వేదితవ్యం త్వమస్య విశ్వస్య పరం నిధానమ్, త్వమవ్యయః శాశ్వతధర్మ గోప్తా సనాతనస్త్వం పురుషో మతో మే (గీత 11-18) 'పరం బ్రహ్మ పరంధామ పవిత్రం పరమం భవాన్, పురుషం శాశ్వతం దివ్యమాదిదేవమజం విభుమ్, ఆహుస్త్వామృషయ స్సర్వే దేవర్షిర్నారద స్తథా, అసితో దేవలో వ్యాసః స్వయం చైవ బ్రవీషి మే' (గీత 11 12 14) 'దివ్యమాల్యాంబరధరం దివ్యగంధానులేపనమ్, సర్వాశ్చర్యమయం దేవమనన్తం విశ్వతోముఖమ్ (గీత 11 11) ఇత్యాది ప్రమాణములచే పంచోపనిషన్మయమై అప్రాకృతమై దివ్యమగునట్టి విశ్వరూపము వ్యావహారిక సత్యముగాక పరమార్థ సత్యమైనదని తెలియదగినది

తత్త్వమస్యాది మహావాక్యములకు స్వారసికార్థము — 'తత్త్వమసి - 'ఐతదాత్మ్యమిదం సర్వం తత్సత్యం స ఆత్మా తత్త్వమసి శ్వేతకేతో' అనునానుపూర్విగల వాక్యమందే 'తత్త్వమసి'యను పదములిమిడియున్నవి త్వం=అల్పజ్ఞత్వాదిగుణవిశిష్టుడవగు నీవు, తత్ = ఆపరబ్రహ్మమువు, అసి = అగు

చున్నావు రెండు భిన్నవస్తువులున్నప్పుడే ఒకదానికి మరి
యొక్కదానితో తాదాత్మ్యము చెప్పుటకు వీలగును శాంక
రాద్వైతరీతిని బ్రహ్మపదార్థము ఒక్కటిమాత్రమే సత్యమగు
నెడల ఈ తాదాత్మ్యనిరూపణము సంగతము కాదు బింబ
ప్రతిబింబన లనువలె అధ్యస్త అధ్యాసితములకే ఈతాదాత్మ్య
మనిననో సత్యాది 'సత్యం జ్ఞానమనన్తంబ్రహ్మ' యను వాక్య
ముచే బ్రహ్మైక్యము సిద్ధాంతంపబడియుండగా ఈతాదాత్మ్యో
పదేశమునకు ఆవశ్యకతయే కలుగదు 'ఐతదాత్మ్యమిదం
సర్వం' అను శ్రుతియందు జీవయుక్తమగు నీ జగత్తు నుద్దేశించి
బోధింపబడిన ఐతదాత్మ్యము 'తస్యైష ఆత్మా' యను
శ్రుతిచే పరమాత్మ అంతరాత్మగా గలిగినదిగా చెప్పబడినది
చిదచిత్పదార్థములకుండు కాసిన శరీరాత్మభావమును బట్టియే
ఈతాదాత్మ్యమును చెప్పవలయును 'సర్వం ఖల్విదం బ్రహ్మ
తజ్జలానితి శాన్త ఉపాసీత' యనుఛాందోగ్యశ్రుతిచొప్పున
నీజగమంతయు బ్రహ్మమునుండి పుట్టి బ్రహ్మముచే రక్షింపబడి
బ్రహ్మమునందు లయమగు నంటచే ఈజగత్తు బ్రహ్మమునంత
రాత్మగా గలదిగా యున్నదని హేతుకల్పనము జేసినట్లు ఐత
దాత్మ్యశ్రుతికర్థము చెప్పవలయును తత్, త్వం అను నీ రెండు
శబ్దములును జీవశరీరుడగు జగత్కారణుని తెలుపునప్పుడే
ముఖ్యవృత్తిచే యర్థవంతములగుచున్నవి అప్పుడు ప్రకార
ద్వయవిశిష్టమగు నొకే బ్రహ్మపదార్థము సిద్ధించును సామా
నాధికరణ్యమును సిద్ధించుచున్నది మరియు పరబ్రహ్మమున
కన్నికల్యాణగుణములతో పాటుగ సర్వాంతర్యామిత్వముగూడ
సిద్ధించుచున్నది కారణవస్తువగు సూక్ష్మ చిదచిత్పదార్థములను

శరీరముగా కలదగుటచే కార్యమై ఏకవిజ్ఞానేన సర్వవిజ్ఞానబోధకమగు వేదాంతమతమును సమన్వయము కాగలకు పై యర్థము నంగీకరించినచో 'తమీశ్వరాణాం పరమం మహేశ్వరమ్' 'పరాస్య శక్తిర్వివిధైవ శ్రూయతే' యనుశ్రుతులును స్వారసములగుచున్నవి 'స ఆత్మాఽతత్త్వమసి' యను నప్పుడు 'అతత్, త్వం, అసి' యని పదచ్ఛేదము చేసినచో నీవు అక్షరమాత్మకంటె వేరైన వాడవగుచున్నావని యర్థముగూడ లభించును త్వం=నీవు, తత్ =అక్షరమాత్మాధీనమందుండు వాడవు, అసి ఆగుదువు, అని చెప్పినను చెప్పవచ్చును చిదచిత్పదార్థములను శరీరముగా గలిగియున్న పరమాత్మను కేవల పరమాత్మశబ్దముచే నిరూపించినంతట శాస్త్రవిరోధమును లేదు లోకమునందును మనుష్యాకారము గల శరీరముతో కూడిన యాత్మను నిర్దేశించి 'ఈయాత్మ సుఖించునది, ఈ యాత్మ దుఃఖించునది' యని మనము వ్యవహరించుట కలదు కదా

'అహం బ్రహ్మాఽస్మి' (బృహ 1-4 10) ఈవాక్యముచే జీవాత్మ బ్రహ్మకంటె వేరైనవాడు (అభిన్నుడుకాడు) అను భేదరూపార్థమునే బోధించుచున్నది అహం= నేను, బ్రహ్మాఽస్మి = పరమాత్మాధీనుడ నగుదును ఈ వాక్యము బ్రహ్మప్రోక్తమగుటచే దీనికి స్వారసికార్థము 'బ్రహ్మాత్మకో జీవః' యనునర్థము చెప్పినప్పుడు సంగతమగునుగాని 'జీవో బ్రహ్మ' యనినచో సంగతముకాదు. రాజుగనున్నవాడు తనను రాజుగ చెప్పికొనినప్పుడు ప్రజారక్షణపాలనవృత్తిచే యాతని కాబిరుదు చెల్లునేకాని తదితరులగు పాలితులట్లనరాదు అదియు

న్మత్తప్రలపితమై అట్లను వాడు దండనార్హుడగును 'యోఽన్యథా సన్తమాత్మానమన్యథా ప్రతిపద్యతే, కిం తేన న కృతం పాపం చోరేణాత్మాపహారిణా' యని ఇట్లనుట ఆత్మ ద్రోహముగ శ్రీభారతమందు చెప్పబడినది ఇట్టివారల నుద్దేశించి 'మామప్రాప్యైవ కౌంతేయ తతో యాన్త్యధమాం గతిమ్' (గీతా 16-20) 'నష్టాత్మానోఽల్పబుద్ధయః, ప్రభవన్త్యుగ్రకర్మాణః క్షయాయ జగతోఽహితాః' (గీ16 9)అనునట్లు భగవన్నిగ్రహాపహనిరయప్రాప్తి జెందుదురు ఒకవేళ యీవాక్యములు బ్రహ్మసాక్షాత్కారమునందినవాడు తన్మయస్థితితో చెప్పినవనినచో ఈయర్థమును దయ్యము పట్టినవాని పలుకులు దయ్యపు పలుకులుగా భావింపదగునట్లగును అట్టి తన్మయతలో తన్ను తానుపాసించుకొనుటయు అసంభవము అట్లుపాసించికొని తనకాళ్లకు తనను మ్రొక్కుమనునట్లు అకృత్యమును యెన్నడుగాని శ్రుతి యుపదేశింపదు 'తద్ధైతత్పశ్యన్ ఋషిర్వామదేవః ప్రపేదే, అహం మనురభవం సూర్యశ్చాహమ్' అను శ్రుతియందును వామదేవునకు 'అహం' అనుభేదజ్ఞానము నశించినట్లును తానుసూర్యుడై యాకాశమును ప్రకాశింపజేసినట్లును మనువై ప్రజాపాలనము చేసినట్లును అగుపడదు కాన నీశ్రుతియందున్నదని భ్రమించెడి యభేదార్థము న్యాయమైనదికాదు కాగా 'అహంబ్రహ్మాఽస్మి' శ్రుతిని తమకు సాధకముగ యభేదవాదులు గ్రహింపరాదు

'అయమాత్మా బ్రహ్మ' 'ప్రజ్ఞానం బ్రహ్మ' ఈ రెండు వాక్యములును పైజెప్పిన 'తత్త్వమసి' 'అహం బ్రహ్మాఽస్మి' యను రెండువాక్యములతో కలిపి అద్వైత సిద్ధాంతమున కాధారములగు మహావాక్యములని వ్యవహరింపబడుచున్నవి ఇట్లే శ్రీగీతయందిదిగువ శ్లోకములను కూడ అద్వైతబోధకములని వాడుకొనుచున్నారు

'సర్వభూతస్థితం యో మాం భజత్యేకత్వమాస్థితః
'సర్వథా వర్తమానోఽపి స యోగీ మయి వర్తతే'(6 31)

'విద్యావినయసంపన్నే బ్రాహ్మణే గవి హస్తిని
శుని చైవ శ్వపాకే చ పండితాః సమదర్శినః' (5-18)

'అహమాత్మా గుడాకేశ సర్వభూతాశయస్థితః
అహమాదిశ్చ మధ్యం చ భూతానామంత ఏవ చ'(10-

'యదా భూతపృథగ్భావమేకస్థమనుపశ్యతి
తత ఏవ చ విస్తారం బ్రహ్మ సంపద్యతే తదా' (13-30)

'యథా ప్రకాశయత్యేకః కృత్స్నం లోకమిమం రవిః
క్షేత్రం క్షేత్రీ తథా కృత్స్నం ప్రకాశయతి భారత'
(10-30)

ఈ శ్లోకములందలి యాత్మైకత్వము అభేదము మొదలగు నర్థములు కూడ ఆపాతప్రతీతములే

శ్రీవిష్ణుపురాణమందును

'విభేదజనకే జ్ఞానే నాశమాత్యన్తికం గతే
ఆత్మనో బ్రహ్మణో భేదమసన్తం కః కరిష్యతి'

ఈ ప్రమాణములకన్నిటికిని

'ఈశ్వరస్సర్వభూతానాం హృద్దేశేఽర్జున తిష్ఠతి
భ్రామయన్ సర్వభూతాని యంత్రారూఢాని
మాయయా' (18 61)

అను గీతాప్రమాణముచొప్పున భగవన్నియామ్యత్వము మాత్రమే జీవాత్మలందు బోధింపబడుచున్న ట్లెరుంగునది

(27) నిగమనము —

అద్వైతముయొక్క పరిష్కారావస్థయే విశిష్టాద్వైతము విశిష్టాద్వైతమునకు అద్వైతమునకు పరమార్థమందొక్కటే భేదము గీతయందు చెప్పఁబడిన రీతిని ఉపాసనము మొదలగునవి సత్యములు భగవంతునికి సగుణనిర్గుణరూపములు భిన్నములుగ రెండు లేవు భగవంతుఁడు నిర్గుణుడనగా సజాతీయవిజాతీయస్వగతభేదశూన్యుడని చెప్పుట యసంగతమైనందున ఆపునాదిపై కట్టబడిన సిద్ధాంతమంతయు తారుమారై పోయినది ఈసగుణనిర్గుణప్రస్తావము భక్తియోగాధ్యాయమందిట్లు గీతలందు ప్రస్తుతింపబడియున్నది

'ఏవం సతతయుక్తా యే భక్తాస్త్వాం పర్యుపాసతే
యే చాప్యక్షరమవ్యక్తం తేషాం కే యోగవిత్తమాః' (12 1)

అను నర్జునుని ప్రశ్నముకు

'మయ్యావేశ్య మనో యే మాం నిత్యయుక్తా ఉపాసతే
శ్రద్ధయా పరయోపేతాస్తే మే యుక్తతమా మతాః
యే త్వక్షరమనిర్దేశ్యమవ్యక్తం పర్యుపాసతే
సర్వత్రగమచిన్త్యం చ కూటస్థమచలం ధ్రువమ్
సన్నియమ్యేన్ద్రియగ్రామం సర్వత్ర సమబుద్ధయః
తే ప్రాప్నువన్తి మామేవ సర్వభూతహితే రతాః' (12-2-౪)

సగుణోపాసక నిర్గుణోపాసకులకు గల తారతమ్యము సమాధానమున చెప్పబడియున్నది

నిర్గుణోపాసనమనగా గుణరహితమగు బ్రహ్మముయొక్క యుపాసనమే యై అయ్యది ఉత్తమమనుటయే సిద్ధాన్తమైనచో ఈయుపపాదనము సంగతము కాదు గుణరహితుడగు మనుష్యుడెట్లు లోకమందు అప్రసిద్ధమో అట్టివాడు సంభవించునెడల వాని నుపాసించుట యెట్లు నిష్ఫలమో అట్లే గుణరహితుడగు నొక్క వ్యక్తి బ్రహ్మపదార్థముగ నుండుట యసంభావితము దాని నుపాసించుట యంతకంటె యవివేకము వ్యర్థము నుగూడ కాగలదు బ్రహ్మశబ్దము బృహత్త్వబృంహణత్వ గుణములచే గుణపౌష్కల్యము కలిగిన వ్యక్తినే సాధించుచున్నది గాని గుణరహితుని బోధించుట లేదు ఈయధ్యాయమందలి వ్యక్తోపాసనము అవ్యక్తోపాసనమునను నీవిభాగము శాంకరమతరీతిని సగుణ నిర్గుణోపాసనములను బోధించునది కాదు అద్వారక సద్వారక రూపమున భగవదారాధనమందుగల ద్వైవిధ్య

మునే ఇయ్యది బోధించుచున్నది దహరాది ద్వాత్రింశద్బ్రహ్మ విద్యల నభ్యసించి యాత్మావలోకనముచే భగవంతుని సనా లంబముగ నారాధించుటకంటె సాక్షాత్తుగ భగవానుని దివ్యమంగళ విగ్రహమునే మానసికవాచికకాయికవ్యాపార ముల సముచ్చయముచే పాద్యార్ఘ్యాచమనపుష్పగంధధూప దీపహవిఃపానీయముఖవాసప్రదక్షిణనమస్కారాదులచే పూజిం చుటచె యద్వారకభగవద్యజనము త్తమమని యుతద్బాహ్యముగ నగ్నిహోత్రాదులందు హోమాదిరూపముగ జేయు నారా ధనము క్లేశసాధ్యమనియు విలంబితఫలదమనియు మాత్రమే ఈప్రశ్నసమాధానములకు సంగతసమాహతి కాగలదు

ఇయ్యెడ శ్రీవిష్ణుసహస్రనామభాష్యమునందలి యీ దిగువ పంక్తులనుదహరించుట యుక్తము కాగలదు దీనితో నిగమనముకూడ చేయగోరుచున్నాను

'అత్రేయం తత్త్వవిదాం వ్యవస్థా జ్ఞానశక్త్యాదిశ్రుతిః కల్యాణగుణవిషయా నిర్గుణశ్రుతిః రాగద్వేషవిషయేతి 'సత్య కామః సత్యసంకల్పః'(ఛాం 8-1-5)ఇత్యాదేః మంగలవిషయత్వ దర్శనాత్ నిర్గుణమితి సామాన్యనిషేధస్య తదన్యవిషయత్వేన కార్త్స్న్యసంభవాచ్చ తథా గలేపాతికయా దోషవిషయో నిషేధః గుణవిషయో విధిశ్చ ఏకస్మిన్ వాక్యే 'అపహత పాప్మా' ఇత్యాదిః 'సత్యకామః సత్యసంకల్పః' (8 1-5) ఇత్యన్తః 'యత్తదద్రేశ్యమగ్రాహ్య' మిత్యారభ్య పరిపశ్యన్తి ధీరాః' (ముండకం 1-1-6) ఇత్యన్తశ్చ నచైవంవిధన్యాయా

పేక్షయా విషయవ్యవస్థాస్తం నాస్తి, కుంభోనాస్తీతివత్। దృశ్యత్వాదినిషేధం చ తద్విరుద్ధమంగలగుణపరం సూత్రకారో వివవ్రే 'అదృశ్యత్వాదిగుణకో ధర్మోక్తేః' (బ్రహ్మసూత్రం 1-2-21) ఇతి గుణోపసంహారపాదే చ శాండిల్యోపకోసల దహరపురుషపర్యంకాదివిద్యావేద్యానాం గుణప్రబన్ధానాం బుద్ధిమాత్రసారత్వమాశంక్య చ పర్యహార్షీత్ 'ఆదరాదలోపః' (బ్ర సూ 3 3 39) ఇతి స్పష్టం చ భగవాన్ పరాశరః 'సత్త్వాదయో న సన్తీశే యత్ర చ ప్రాకృతా గుణాః' (వి పు 1-9-44) 'సమస్త కల్యాణగుణాత్మకోఽసౌ' (వి పు 6 5 54) ఇత్యాదౌ

నారాయణాయ నమ ఇత్యయమేవ సత్యః
సంసారఘోరవిషసంహరణాయ మన్త్రః,
శృణ్వన్తు భవ్యమతయో యతయోఽస్తరాగా
ఉచ్చైస్తరాముపదిశామ్యహమూర్ధ్వబాహుః
(నారసింహపురాణమ్)

రూపమారోగ్యమర్థాంశ్చ భోగాంశ్చైవానుషంగికాన్
దదాతి ధ్యాయతో నిత్యమపవర్గప్రదో హరిః
ప్రాయశ్చిత్తాన్యశేషాణి తపఃకర్మాత్మకాని వై
యాని తేషామశేషాణాం కృష్ణానుస్మరణం పరమ్
ఏకోఽపి కృష్ణే సుకృతః ప్రణామో
దశాశ్వమేధావభృథేన తుల్యః

దశాశ్వమేథీ పునశ్శేతి జన్మ
కృష్ణప్రణామీ న పునర్భవాయ

శ్లో॥ మద్వంశజైః పురా జిత్వా సర్వాన్ కుమతవాదినః
దర్శితం విష్ణుతత్త్వం చ ప్రాప్తం వేదాన్తినామ చ
తతః ప్రభృతి మద్వంశో విఖ్యాతః పండితైర్భువి
పూతేనాన్వర్థనామ్నా చ వేదాన్త ఇతి సజ్జనాః
తద్వంశజాతమాత్రేణ లిఖ్యతేఽదః పురాతనమ్
వంశక్రమాగతం తత్త్వం న త్వహం పండితః కవిః
పితామహేన యత్కృష్ణేనోపార్జితమిదం మమ
తస్మాత్తదేవ గుప్తం మే పిత్రా చ సముపార్జితమ్
తతో మాతుః పితుశ్చైవ మయా సంపాద్య దర్శితమ్
విష్ణుతత్త్వమిదం నామ్నా విశిష్టాద్వైత దర్శనమ్
అనుగ్రహాలవాద్యస్య కృతిరేషా సమాపితా
స జీయాత్ వేంకటావస్థో వేంకటేశః కృతీశ్వరః
మంగలం శ్రీనివాసాయ వేంకటావనివాసినే
వేదాన్తపార్థకృష్ణార్యనిత్యకైంకర్యశాలినే
వ్యయాబ్దే శ్రావణే శుక్లపంచమ్యాం భృగువాసరే
వేదాన్తపార్థకృష్ణేన కృతిరేషా సమాపితా
మంగళం మహత్

శ్రీగోపాలకృష్ణాప్రెస్సునందు ముద్రితము. పాతచాకలపేట, మద్రాసు 1949